# వారం రోజుల్లో నామినేటెడ్
# పదవుల భర్తీ!

- బీసీ రిజర్వేషన్లపై పార్టీ పరంగా 42% ప్రకటించాలా?
- కోర్టును మరింత సమయం కోరదామా?
- రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్ భేటీలో చర్చ
- రాజకీయ వ్యవహారాల కమిటీలో నిర్ణయం
- 23 నుంచి ప్రజాపథం పునఃప్రారంభం

4



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిర్ణయించారు. ఈ నెల 16 లేదా 17న పీఏసీ సమావేశాన్ని నిర్వహించాలని భావిస్తున్నారు. మహేశ్‌గౌడ్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. స్థానిక ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, ఇతర అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు కోర్టు ఇచ్చిన గడువు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఎలా ముందుకువెళ్లాలన్నదానిపై సమాలోచనలు జరిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు, పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ తెచ్చిన ఆర్డినెన్సు రెండూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశం చర్చకు వచ్చింది. ఈ విషయాన్ని కోర్టుకు నివేదించి.. స్థానిక ఎన్నికల నిర్వహణకు మరికొంత గడువు కోరితే ఎలా ఉంటుందన్న విషయంపై నేతలిద్దరూ చర్చించారు. కోర్టు అనుమతిస్తే కేంద్రంపై మరోమారు ఒత్తిడి కార్యాచరణ చేపట్టవచ్చని భావిస్తున్నారు. అలా కాకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా 42% రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లుగా ప్రకటించి, ఎన్నికలకు వెళ్లడంపైనా చర్చించారు. పీఏసీ సమావేశం తర్వాతే స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత రానుంది. పార్టీ పరంగా బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించి, ముందుకు వెళ్లాలని పీఏసీలో నిర్ణయం తీసుకుంటే.. సెప్టెంబరు 10 తర్వాత స్థానిక ఎన్నికలు ఉండొచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ లోపు

## రు.50కోట్ల విలువైన18 విల్లాల నిర్మాణంపై
# సర్కార్ చర్యలు తీసుకోవాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డిపై, ప్రణీత్ గ్రోవేల్ అక్రమమని క్రిమినల్ కేసు నమోదు చేయాలి:ఆకుల సతీష్ టీమ్ డిమాండ్
- బిఆర్ ఎస్ హయాంలో మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వం భూములు- చెరువు కుంటలు కబ్జాలు
- చెరువు కుంటల కబ్జాలపై ఫిర్యాదు చేస్తే, రెవెన్యూ-మున్సిపల్ -ఇరిగేషన్ అధికారులు నామమాత్రపు చర్యలపై ఆగ్రహం

5

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గాగిల్లపూర్ నందు ఎండి ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణ అక్రమ విల్లాల నిర్మాణం సర్వే నెంబర్ 214 నందు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ 18 విల్లాస్



నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రపు చర్యలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రాధిక గుప్తకి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.చెరువులలో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎప్పుడో. ఆకుల సతీష్బిఆర్ఎస్ మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు సర్వే నెంబర్ 151,179 నందు ఫాక్స్ సాగర్



చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ లో( 61 -64)అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గాగిల్లపూర్ నందు ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ కన్స్ట్రక్షన్ నందు ఎండి ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణ,8 అక్రమ విల్లాల నిర్మాణం సర్వే నెంబర్ 214 నందు రెండు ఎకరాల 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ 18 విల్లాస్రోడ్డు నిర్మాణం పై చర్యలు
రు.50కోట్ల విలువైన18 విల్లాల నిర్మాణంపై






నవభూమి
హైదరాబాద్
12 ఆగస్టు,2025 మంగళవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in


# టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు

- ప్రభుత్వానికి చేరిన సినీ కార్మికుల సమ్మె వివాదం
- వేతనాల పెంపు డిమాండ్‌తో సినీ కార్మికుల సమ్మె
- రంగంలోకి దిగిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచన
- 30 శాతం పెంపు చిన్న సినిమాలకు భారమంటున్న నిర్మాతలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. షూటింగులు నిలిచిపోవ డంతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి, నిర్మాతల ప్రతినిధులతో చర్చలు జరిపారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో గత కొన్ని రోజులుగా సినిమా చిత్రీకరణలు పూర్తిగా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రికి వివరించారు. కార్మికుల జీవన వ్యయాన్ని అర్థం చేసుకున్నామని, అయితే చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచించారు.

జీవన వ్యయం పెరిగినందున తమ వేతనాలను 30 శాతం పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తుండగా, ఈ ప్రతిపాదన చిన్న, మధ్య తరహా చిత్రాలకు తీవ్ర భారంగా మారుతుందని నిర్మాతలు వాదిస్తున్నారు. థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గడం, ఓటీటీ డీల్స్ బలహీనపడటం వంటి కారణాలను వారు ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగుతుండటంతో, ఈ సమ్మెకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

## జేఎన్టీయూ రోట్లింజన్ వర్శిటీ
# ఒప్పంద వివాదం

- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన అధికారుల నిర్లక్ష్యం
- ప్రతిష్టకు భంగం... భవిష్యత్తుకు ప్రమాదం
- ఎమ్ఓయూ పత్రాలు వెంటనే బయట పెట్టాలి
- జేఎన్టీయూ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆందోళన

3





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) జర్మనీ రోట్లింజన్ యూనివర్సిటీ మధ్య కుదిరినట్లు చెప్పబడుతున్న ఎమ్ఓయూ పై సంచలన ఆరోపణలు వెలువడుతున్నా, అధికారులు మౌనం వీడకపోవడం విద్యార్థి వర్గాలను ఆగ్రహానికి గురి చేస్తోంది. ఈ వివాదాస్పద ఒప్పందంపై అసలు పత్రాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ, జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాలు సోమవారం

## 19 బిఆర్ఎస్వి మహా ధర్నా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11**: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 19వ తేదీన బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించనున్నారు. ఈ మేరకు ధర్నాకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగభలు ముఖ్యఅతిథిగా హాజరై గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా స్కాలర్షిప్ లు విడుదల చేయకుండా 8000 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో దాదాపు చాలా కళాశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేద విద్యార్థులు చాలామంది ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల వద్ద నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నాయని వాపోయారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11** : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సోమవారం రసూల్ పుర వార్డు 2 బి. ఆర్ .ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు గౌస్ మరియు అనుచరులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమక్షంలో పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గౌస్ కి మరియు వారి అనుచరులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఉప్పల్ ప్రధాన రహదారి పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్ -నవభూమి:**వర్షంతో ఉప్పల్ ప్రధాన రహదారి గుంతలు పడి అతలాకుతలం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డునీ పరిశీలించారు. గుంతలను పుడ్చి వేయాలని అధికారులకు సూచించారు . అధికారులు వెంటనే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా ఉప్పల్-వరంగల్ రహదారి నిర్మాణం

- బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి
- ఎలివేటెడ్ కారిడార్తో అధ్వాన్నంగా మారిన ఉప్పల్ మార్గం
- మంత్రి వెంకట్రెడ్డిని కోరిన పరమేశ్వర్రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్-నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ మందముల పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు. ఈ పనుల కారణంగా ఉప్పల్లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయి నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. సోమవారం పరమేశ్వర్రెడ్డి, వజ్రేష్ యాదవ్ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరామ్మతు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్రెడ్డి కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్రెడ్డి తెలిపారు. కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం, కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్రెడ్డి చెప్పారు.

# నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్రెడ్డి





**ఉప్పల్ -నవభూమి:**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్లోని ఎంపిపిఎస్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను. రజితాపరమేశ్వర్రెడ్డి పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్రెడ్డి తెలిపారు. పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్టుగా చెప్పారు. ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎన్ ఎంలు వనమాల, పాఠశాల హెచ్ ఎం. హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్, బాకారం అరుణ్, రంగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13 14వ డివిజన్ కొలన్ నారాయణ రెడ్డి కాలనీ బిఆర్ఎస్ నాయకులు వెంకట రమణారెడ్డి జెట్టి, నరేష్ నల్లూరి శ్రీనివాస రెడ్డి చిర్ర మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిలి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపేందర్ ముసిని, అప్పారావు గరికిపాటి, పురుషోత్తం కలిమెల, శ్రీనివాస రెడ్డి పింగళి, వెంకటరామి రెడ్డి జెట్టి, రవీందర్ రెడ్డి జెట్టి, నాగరాజు కల్లె, సురేష్ కుక్కల, సీతారామి రెడ్డి జెట్టి, జనార్దన్ రెడ్డి బిజ్జుల, సత్య నారాయణ యాదవ్ దేవరబోయిన, పావం చౌదరి నల్లూరి, సుధీర్ రెడ్డి శానంపూడి, శ్రీధర్ రెడ్డి పోరెడ్డి, శ్రీనివాస రావు అన్నీ, సంతోష్ రెడ్డి కోయగూర, కైలాష్ మధురాంతకన్, కృష్ణా రాడి టేకుల, శ్రీకాంత్ రేరెడ్డి సూరం, సత్యమారాయుడు కెండపల్లి, జయపాల్ రెడ్డి పడమటి, విజయ్ కుమార్ కావూరు, లక్ష్మణ్ రెడ్డి ఏ, నాగి రెడ్డి జొన్నల, వీరారెడ్డి గుత్తికొండ, ప్రవీణ్ రెడ్డి కోడూరు, వీరారెడ్డి దేవరపల్లి, హనుమ ప్రసాద్ వి కె ఎస్, మునిందర్ రెడ్డి కాంతాల, బద్రీ ప్రసాద్ నక్కిమ, అన్వేష్ గౌడ్, సుదర్శన్ రావు డివి, కృష్ణ కిషోర్ నల్లూరి , సింగరావు నల్లూరి, సుధా చిర్రా, ప్రమీల పెమ్మెత్స, అనంత లక్ష్మి జెట్టి, సుధీంద్ర రాజు పెనుమత్స, శ్రీనివాస్ కొండబతిమి, పెమ్మెత్స సుబ్బరాజు, రవి కుమార్ రెడ్డి తీగల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.



**సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11:**-సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం కార్యక్రమంలో చేపట్టింది మెయిన్స్ కు ఎంపికైన 178 మందికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం ఢిల్లీలో వసతులు కల్పిస్తాం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాదిమంది రాష్ట్రంలో పనిచేసిన ఎస్సార్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయాయి.

# జేఎన్టీయూ రోట్లింజన్ వర్శిటీ ఒప్పంద వివాదం

**(1వపేజీ తరువాయి)**అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టి, నినాదాలతో నిరసన తెలిపారు. 3వ పక్ష ఏజెన్సీ దందా: విద్యార్థి నాయకుల ఆరోపణల ప్రకారం, జేఎన్టీయూహెచ్ రోట్లింజన్ యూనివర్సిటీతో నేరుగా ఒప్పందం కుదుర్చుకోకపోగా, అక్కడి ఒక చిన్న సంస్థ తో ఉన్న మూడవ పక్ష ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియలో వంగపండు వెంకట నాగరాజు వంటి బయటి వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జర్మనీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ బ్యాచిలర్ డిగ్రీలకు డిమాండ్ లేని పరిస్థితిలోనూ, విద్యార్థుల నుండి లక్షల రూపాయలు వసూలు చేయడమే అసలు లక్ష్యమని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల మౌనం అనుమానాస్పదం: ఈ వ్యవహారం పై అనేక వీడియోలు, లేఖలు, వార్తా క్లిప్పింగ్‌లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా, ఇప్పటివరకు ఎమ్ఓయూ అసలు కాపీని జేఎన్టీయూహెచ్ అధికారులు విడుదల చేయకపోవడం అనుమానాస్పదమని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. ఈ వ్యవహారంలో ఉన్నత విద్యా మండలి, సాంకేతిక విద్యా శాఖ, విదేశీ విద్యా విభాగం వంటి సంబంధిత అన్ని శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాక, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. ప్రతిష్టకు భంగం భవిష్యత్తుకు ప్రమాదం ఇలాంటి అనుమానాస్పద ఒప్పందాలు విశ్వవి ద్యాలయ ప్రతిష్టను మట్టి కరిపిస్తాయని, భవిష్యత్తులో విదేశీ విశ్వవిద్యా లయాల్లో అడ్మిషన్లపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిం చారు. విద్యార్థులు, తల్లిదండ్రులలో ఆందోళన వ్యాప్తి చెందుతుండగా, తక్షణమే పూర్తి స్థాయి విచారణ జరిపి, ఒప్పందం వెనుక ఉన్న వాస్తవాలను బహిర్గతం చేయాలని విద్యార్థి సంఘాలు గట్టిగా డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాండగొండ కరుణాకర్ రెడ్డి, జవ్వాజి దిలీప్, బోయపల్లి అశోక్ గౌడ్, అంబటి తేజ, లకావత్ భాను ప్రకాష్ నాయక్, ఎర్రవెల్లి జగన్, రాహుల్ నాయక్, సాగర్, జయరాం, విశాల్, ఆదిత్య, ధనుంజయ్, ఆనంద్, ఋత్విక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాల అమరవీరులకు ఘనంగా నివాళులు: తలమల్ల హసేన్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11 :** మాల మహానాడు విద్యార్థి యువకులకు ఉద్యోగ మేధావులకు మహిళా సోదరీమణులకు జై భీమ జై భీమ్ లు చెప్పారు మాల మృత వీరులసేవలను మర్చిపోరాదని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు తలమల్ల హసేన్ కోరారు 11 మంది అమరులైనరని ఆయన చెప్పారు వారి సేవలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు బోధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 11 ఆగస్టు 1997 సంవత్సరంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులు దివంగత నేత మాన్యశ్రీ పివి రావు ఇచ్చిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో లక్షలాదిమంది మాలలు పాల్గొని హైదరాబాద్ ను అష్టదిగ్బంధనం చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలల చైతన్యాన్ని, మాలల తిరుగుబాటును, చూసి దిక్కుతోచక అదిరిపోయి బెదిరిపోయి మాలల మీద ఉక్కుపాదం మోపినారు. గుర్రాలతో తొక్కించి ముళ్ళకంచెలు వేసి భాష్ప వాయు ప్రయోగించి లాటి చార్జీ చేయించగా పానంగి శేషయ్య గోప తొట్టి నారాయణ ప్రాణాలను కోల్పోయారు. పివి రావు, ఎంకే భీమారావు, గిడ్ల పరంజ్యోతి రావు, జి చెన్నయ్య తీవ్రంగా గాయపడినారు .దాదాపు 200 మంది కార్యకర్తలు గాయపడినారు ట్యాంక్ బండు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతం మొత్తం చెప్పులతో నిండి రోడ్డు కనిపించకుండా పోయింది ఆనాటి నుండి ఈనాటి వరకు పివి రావు పానంగి శేషయ్య గొపతోటి రెడ్డి సత్యనారాయణ బేగరీ సుదర్శనం వెల్తురు మల్లయ్య బీవీ రమణయ్య ఎర్ర నరసింహారావు లింగాల ప్రసాద్ దొడ్డి హనుమయ్య ఎడ్ల నరసయ్య చంద్రశేఖర్ జంగా త్రిమూర్తులు పివి శ్యామ్ మొదలగువారు తమ తుది శ్వాస వరకు పోరాడి అమరులైనారు వారందరికీ 11 ఆగస్టు నాడు తెలుగు రాష్ట్రాలలో మాల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరిపి ఘన నివాళులర్పిద్దాం.లిఈ కార్యక్రమంలో తల్లమల్ల హసేన్. రాష్ట్ర అధ్యక్షులు .మాల మహానాడు తెలంగాణ గిడ్ల పరంజ్యోతి రావు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల నాగరాజు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు



# సీఎం మెడికల్ రిలీఫ్ ఫండ్ అందజేత

■ **పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 12:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ముఖ్యమంత్రి మెడికల్ రిలీఫ్ ఫండ్ ఎల్ వో సి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి మెడికల్ రిలీఫ్ ఫండ్ ఎల్ వో సి చెక్కులు అందజేసే సోమవారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుల చేతికి స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు కింద పేర్కొన్న రీతిలో చెక్కులు మంజూరు చేయబడ్డాయి: అల్వాల్ డివిజన్ రజిత - ఎల్ఓసి ? 1,50,000 వెంకటాపురం డివిజన్: వెంకట దివ్య - ఎల్ ఓ సి ?1,10,000, వినాయక్ నగర్ డివిజన్ : సుమత ఎల్ ఓ సి ?1,80,000, రమేష్ ఎల్ వో సి ?2,20,000 , ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ , చందు, బాలకృష్ణ, ఎం . ఆర్.శ్రీను, సంపత్ యాదవ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కందిగూడ,నిర్మల్ నగర్,వల్లువల్ నగర్

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ లోని కందిగూడ లోని నల్లపోచమ్మ ఆలయం, నిర్మల్ నగర్‌లో మహాంకాళీ ఆలయం,వల్లువల్ నగర్ లో కనక దుర్గ ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యులు మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక, హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలు నెలరోజుల పాటు వారవారం ప్రాంతాల వారిగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు కాప్రా డివిజన్ లోని కందిగూడ, నిర్మల్ నగర్,వల్లువల్ నగర్లలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నానన్నారు.ఈకార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,మాజీ కౌన్సిలర్ రాజేందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీజ్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,గుణశేఖర్,బాబురావు,రాజన్,పడమటి మల్లారెడ్డి,మూర్తుజా,ప్రదీప్,



అహ్మద్,శివ కుమార్,జై సింహా,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## షేక్‌పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆల్బండజల్ టాబ్లెట్స్‌ను విద్యార్థులకు అందజేసిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11:**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ , ప్రవేట్ పాఠశాల లతో పాటు అంగన్‌వాడీలలో సుమారు 98 లక్షల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు .పిల్లల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు .పిల్లలే జాతి సంపద అన్నారు , ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరూ ఆల్బండజల్ టాబ్లెట్స్ ను వేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఖాయం : బీజేపీ నేత కొమ్మిడి



**మేడ్చల్ - 11:(నవభూమి ప్రతినిధి** ),(ప్రతినిధి)రైతు సొసైటీ బ్యాంక్ డైరెక్టర్, సీనియర్ నాయకులు చందుపట్ల ధర్మారెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ రాజీనామా గురించి భారతీయ జనతా పార్టీ తో కలిసి నడవాలని ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర భవిష్యత్ బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర లో రోజు రోజు కు బిజెపి కి విశేషం ఆదరణ పెరిగిందని. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఉందని,పార్టీలకు అతీతంగా మోదీ ప్రభుత్వం అభివృద్ధికిసహకరించిందని చెప్పారు.సబ్ కా సాత్..సబ్ కా వికాస్..సబ్ కా విశ్వాస్ నినాదం తో ముందుకు నడవాలని బీజేపీలోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్ పాల్గొన్నారు.

## వారం రోజుల్లో నామినేటెడ్ పదవుల భర్తీ!

**(1వపేజీ తరువాయి)**ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది.

**వారంలో నామినేటెడ్ పదవుల భర్తీ?**

పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని సీఎం రేవంత్, మహేశ్‌గౌడ్ నిర్ణయించినట్లు తెలిసింది. జిల్లా, లోక్‌సభ నియోజకవర్గ స్థాయి పరిశీలకులు.. నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి నియోజకవర్గానికి రెండు పేర్లతో ఇచ్చిన ప్రతిపాదనలు సీఎం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. స్థానిక ఎన్నికలకు ముందే ఈ పోస్టులను భర్తీ చేసి, కార్యకర్తల్లో కదలిక తీసుకురావాలన్న ఆలోచనలో రేవంత్‌రెడ్డి ఉన్నారు.

**జూబ్లీహిల్స్ అభ్యర్థిపై మరో సర్వే!**

గెలుపే ప్రాతిపదికగా, సర్వేల ఆధారంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో కీలకమైన ఈ ఉప ఎన్నికలో అభ్యర్థిపై ఎలాంటి ఒత్తిడికీ తావు లేకుండా.. సర్వేల ఆధారంగానే నిర్ణయానికి రావాలని అనుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీల వారీగా జరిగిన సర్వేలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉంటుందని భావిస్తున్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిత్వం కోసం ప్రస్తుతం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత నవీన్ యాదవ్, రెహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు ప్రధానంగా పోటీ పడుతున్నారు. వీరి అభ్యర్థిత్వాలపై పార్టీసర్వే జరుగుతోంది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖల వారీగా సమీక్షించారు. జనహిత పాదయాత్రల ద్వారా వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలిద్దరూ నిర్ణయించారు.

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్









**కుత్బుల్లాపూర్: ఆగస్టు 11:(, నవభూమి ప్రతినిధి)**హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్‌కు లభించింది.ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయమువ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

## ప్రజా సమస్యలను వారి ఇబ్బందులను పట్టించుకోకపోతే

## జలమండలి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం: బీఆర్ఎస్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 11:(నవభూమి ప్రతినిధి)**ప్రజా సమస్యలను వారి ఇబ్బందులను పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో జలమండలి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ హెచ్చరించారు.జలమండలి అధికారులు తమ పనితీరును మార్చుకుని ప్రజలకి వారధిగా పనిచేయాలి గుబ్బల లక్ష్మీనారాయణ

సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప లో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉండటంతో అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను జలమండలి అధికారులు దృష్టికి మరోసారి ఈరోజు జలమండలి జీఎం మాధవి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం రాజీవ్ గృహకల్ప 103 బ్లాక్ దగ్గర చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటర్ నిలిచి ఇళ్లలోకి వస్తుందని అక్కడున్న సమస్యను పట్టించుకుని టెక్నికల్ గా పరిష్కారం చేయాలని మొరపెట్టుకున్న అక్కడ బాధలను ఏమాత్రం కూడా జలమండలి జీఎం మాధవి వారి సిబ్బంది పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని గుబ్బల లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక 103 బ్లాక్ . రాజీవ్ కల్ప వాసులతో కలిసి జీఎం మాధవి గారితో మాట్లాడడం జరిగింది. ఇప్పటికైనా



ప్రజల ఇబ్బందులు పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో ఏదైనా జరిగితే జలమండలి అధికారులు బాధ్యులుగా ఉంటారని ఇప్పటికైనా కళ్లు తెరిచి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వాసులు శర్మ, బమ్మిడి రాణి, నాగలక్ష్మి, విజయలక్ష్మి, శిరీష , రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలి

■ **జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్ట్ 11 :**రానున్న గణేష్ ఉత్సవాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా , శాంతియుత వాతావరణంలో జరిగేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సహకారం అందించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ తేదీన పూర్తి కానున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లికమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గత సంవత్సరం మాదిరి గానే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు జరిగేలా జీహెచ్ఎంసీ, పోలీస్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నగర పరిధిలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు రిపేర్ ఉంటే వాటిని కూడా చేపడతామని చెప్పారు. పోలీస్ శాఖ సూచన మేరకు నిమజ్జనం సజావుగా, వేగంగా పూర్తి చేసేందుకు గత సంవత్సరం కంటే ఎక్కువ క్రేన్ లు కూడా ఉపయోగిస్తామని చెప్పారు. గణేష్ ఉత్సవాల కు బడ్జెట్ ప్రాబ్లం లేదని, వివిధ పనుల నిమిత్తం గతం కంటే కూడా అధిక నిధులు కేటాయిస్తామని, లాజిస్టిక్స్ సమకూర్చుతామనీ కమిషనర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు తెలిపారు. వేడుక సజావుగా జరిగేందుకు జోనల్ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలను జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్ గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. ప్రతి సంవత్సరం భాగ్యనగర్, ఇతర గణేష్ ఉత్సవ సమితి లు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పండుగ సజావుగా జరుపుకుంటున్నామని అని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున గణేష్ పండా లు, మండపాల నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ , క్వాలిటీ వైరింగ్ తో సహా నాణ్యమైన లాజిస్టిక్ ఉపయోగించాలని చెప్పారు. ఊరేగింపు సమయంలో ప్రతిమల అధిక ఎత్తుతో ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు ముందే రూట్ మ్యాప్ , వాహనం హైట్ ఆధారంగా ప్రతిమలను ప్రతిష్ఠించాలని కోరారు. ప్రతి మండపం వద్ద కనీసం ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. పెద్ద మండపాల్లో ముగ్గురికి తగ్గకుండా వాలంటీర్ సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. పెద్ద మండపాలలో సందర్శనం కోసం వచ్చే మార్గాలను వేరు వేరు గా ఏర్పాటు చేయాలన్నారు. ఖైరతాబాద్, బాలాపూర్ సహా నగరంలోని అన్ని గణేష్ విగ్రహాల ఊరేగింపు సకాలంలో ప్రారంభం అయ్యేలా సహకరిస్తే నిమజ్జనం సజావుగా సాగుతుందని చెప్పారు. అంతకుముందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, సీఈరత్నాకర్, జోనల్ కమిషనర్ లు, హెచ్ఎండిఏ , హెచ్ ఎం ఆర్ ఎల్ , టి ఎస్ ఆర్ టి సి హైదరాబాద్ , సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, హెచ్ఎంఎస్ అండ్ ఎస్ బి, అగ్నిమాపక, నీటిపారుదల, పర్యాటకం, ఆరోగ్యం, కాలుష్య నియంత్రణ బోర్డు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు .

# నాగ లింగేశ్వర స్వామి రుద్రాభిషేకంలో ఎర్రబెల్లి సతీష్‌రావు

## శ్రావణ సోమవారం సందర్భంగా ధత్తాత్రేయ కాలనీలో భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11:** 3వ శ్రావణ సోమవారం సందర్భంగా శేరిలింగంపల్లి 124వ డివిజన్ ధత్తాత్రేయ కాలనీలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి, దేవేందర్, రామకృష్ణ, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కళ్యాణ్, సాయి గౌడ్, మాధవరెడ్డి, రాజు, మున్నీర్, శ్రీకాంత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# పేద ప్రజలకు ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ పథకం ఒక వరం లాంటిది: ఎమ్మెల్సీ మీర్జా రెహ్మద్ బేగ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11:**సోమవారం నాడు దారుసాల లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మీర్జా రెహ్మద్ బేగ్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రజలకు నిరంతరం తమ సేవలను అందించడమే ముఖ్యమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎంఐఎం ప్రతినిధులు పాల్గొని ప్రజలకు చెక్కులను పంపిణీ చేశారు





## మొయినాబాదులో సబ్ స్టేషన్లకు శంకుస్థాపన,

# రేషన్ కార్డులు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11:** . కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి,కాంగ్రెస్ నాయకులు భీమ్ భరత్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్తు డిమాండ్ ఎంత ఉన్నా... నాణ్యతతో సరఫరా చేస్తున్నాము గ్రీన్ పవర్ ఉత్పత్తికి భారీ ప్రణాళికలు పన్ను భారం మోపకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం భవిష్యత్ తరాల కు మేలు చేసే విధంగా విద్యుత్ ఉత్పాదనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం పడివడిగా అడుగులు ముందుకు వేస్తుంది. 2047 నాటికి పెరిగే డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపడుతున్నాం. అందుకు సంభందించిన సమాచారన్ని పంపాలని ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసాం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో వందకు వందశాతము సౌర విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపడుతున్నాం. అందుకు సంబంధించిన సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసాం. దేవాదాయ, ఇరిగేషన్ , మరే ఇతరమైన ప్రభుత్వ భూములు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా ఖాళీగా ఉంటే వాటి సమాచారాన్ని పంపించాలని అధికారులను ఆదేశించాం. ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు అక్కడ సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భారీ మధ్య తరహా ప్రాజెక్టులపై కూడా ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పాదన చేసే విధంగా ముందుకు వెళ్తున్నాం. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఇప్పటికే నీటిపారుదల శాఖకు విద్యుత్ శాఖ లేఖ రాయడం జరిగింది. హైడల్, పంప్డ్ స్టోరేజ్, పవన విద్యుత్ ఉత్పాదనకు సంబంధించి ప్రణాళిక రూపొందిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకి విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. విద్యుత్ ఉత్పాదన చేయడం ఒక భాగమైతే.. విద్యుత్ ను సరఫరా చేయడం మరో భాగం. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను అనుగుణంగా సరఫరా లోడ్ ని నియంత్రించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్ లను పెంచుకోవడం, అప్ గ్రేడ్ చేయడం, ట్రాన్స్ఫార్మర్లను పెంచుకోవడం చేస్తున్నాం. అందువల్లనే డిమాండ్ ఏ స్థాయిలో ఉన్న ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించగలిగాం. రెప్పపాటు కాలం పాటు విద్యుత్ పోకుండా చూస్తున్న విద్యుత్ శాఖ అధికారులు అందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నా. ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు సింగరేణిలో మాదిరిగానే కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. చేవెళ్ల నియోజకవర్గంలో ఒకేసారి రూ. 20 కోట్లకు పైబడిన నిధులతో నిర్మించతలపెట్టిన మూడు 33/11 కేవీ సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంఖుస్థాపన చేశారు. ఈ నియోజకవర్గానికి 5 షబ్ స్టేషన్లు మంజూరుచేస్తే.. ఇప్పటికే రెండు షబ్ స్టేషన్ల పనులు కొనసాగుతున్నాయి. స్థానిక అవసరాలు, పరిస్థితుల దృష్ట్యా 132 కేవీ సబ్ స్టేషన్ కు ఏర్పాటుకు అవసరమైన డిమాండ్ ను స్టడీ చేసి నివేదికను విద్యుత్ అధికారులు వెంటనే పంపాలి.

అనుమతులు మంజూరు అయిన తరువాత ఇక్కడే 132 కేవీ షబ్ స్టేషన్ కు భూమి పూజ కూడా చేసుకుందాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని అందిస్తున్నాం. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున కార్డులో ఎంతమంది ఉంటే ఎంతమందికి సన్నబియ్యాన్ని అందిస్తున్నాం. మార్కెట్లో సన్న బియ్యం కిలో రూ.50కి పేజిక్ ధర్క్ ఉంటే.. మన ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాలకి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుంది.

ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ప్రజల ఆలోచనని వారి అవసరాలని అజెండాగా పెట్టుకొని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. కొత్తగా ఎక్కడ పన్నులు వేయకుండా మనకున్న ఆదాయంతోనే ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.


# రు.50కోట్ల విలువైన18 విల్లాల నిర్మాణంపై సర్కార్ చర్యలు

**(1వపేజీ తరువాయి)**తీసుకోవాలని మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రపు చర్యలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రాధిక గుప్తకి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అధికారులను అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రణీత్ కన్స్ట్రక్షన్ కంపెనీ అడ్డగోలుగా ప్రభుత్వ భూములు చెరువులు ఆక్రమించుకొని అక్రమ అనుమతులు పొందడంనిర్మాణాలు చూస్తేనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్తులు దోపిడికి సహకరించిందని అర్థమవుతుంది, ఈ అక్రమా అనుమతులు నిర్మాణాలపై దుండిగల్ ఎమ్మార్వో ఇరిగేషన్ ,మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, తక్షణమే అక్రమ అనుమతులు నిర్మాణాలపై పూర్తిస్థాయిలో జాయింట్ సర్వే చేసి, ఆక్రమణలు కూల్చివేసి, మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి పై ప్రణీత్ కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయడం కాకుండా, అనుమతుల్లో మరియు నిర్మాణంలో వీరికి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబరీ ఆంజనేయులు, చందు, శ్రీనివాస్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# స్మశానవాటికలను పూర్తి చేయాలి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 11:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గ గాజుల రామారం సర్కిల్ ప్రజావాణి కార్యక్రమంలో సూరారం డివిజన్ పరిధిలోని కళావతి నగర్ లో హిందూ స్మశాన వాటికలో మార్కండేయ నగర్ లోని ముస్లిం స్మశాన వాటికలో అసంపూర్తిగా నిలిపివేసినటువంటి పనులపై డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి ప్రజావాణీ కార్యక్రమంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అనంతరం డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షి ని కలిసి స్మశాన వాటికలో వసతులు లేక చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులపై క్షుణ్ణంగా వివరించి వసతులను ఏర్పాటు చేసే విషయంలో తక్షణమే చర్య తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. డిఇ మాట్లాడుతూ స్మశానవాటికలు సమీక్షించి కావలసినటువంటి వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేస్తా : తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ హామీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11** : ఈరోజు సాంస్కృతిక సారధి మాదాపూర్ ఆఫీస్ యందు తెలంగాణ ఉద్యమంలో అహర్నిశలు కృషిచేసిన ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ధర్నా కార్యక్రమాలు



నిర్వహించడం జరిగింది, దానికి స్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ అక్క 20 తారీకు వరకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సార్ తో మాట్లాడి కళాకారులకు 20 తేదీ లోపు న్యాయం చేస్తారు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనువోజువెంకన్న, సలహా సంఘం సభ్యులు దరువు అంజన్న, ఉపాధ్యక్షులు గజ్వేల్ ప్రతాప్, జవాజి ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ సలీం , రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర లో ఉన్న జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు ఉద్యమ కళాకారులు పాల్గొనడం జరిగింది



# తల్లిగా మారిన కండక్టర్ ఎల్లమ్మ

- **రద్దీ బస్సులో చిన్నారికి తల్లి లాంటి ఆత్మీయత**
- **మనసు మంచిదైతే మనిషి దేవత అవుతుంది..అన్న నానుడికి ఉదాహరణ ఈ ఎల్లమ్మ**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11** : టికెట్లు ఇవ్వడం ఆమె పని కానీ ఆ క్షణంలో ఆమె ఒక మనసున్న తల్లిగా మారింది. ఈ మాటలు పరిగి డిపో ప్రయాణికుల నోట నేరుగా వినిపించాయి. వికారాబాద్ జిల్లా పరిగి డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ఎల్లమ్మ చూపిన మానవత్వం పలువురి హృదయాలను హత్తుకుంది. ఒక రోజు రద్దీగా ప్రయాణిస్తున్న బస్సులో, తల్లిని అనుకుని అలసటతో ఉన్న చిన్నారి, సీటు దొరకక నిలబడి ఇబ్బంది పడుతుండగా, ఎల్లమ్మ ఆ దృశ్యాన్ని గమనించారు. ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా, ఆ చిన్నారిని ప్రేమగా ఒడిలోకి ఎత్తుకుని, తల్లి లాంటి మమతతో తలపై చేయి వేసి నిమురుతూ నిద్రపోనిచ్చారు. ప్రయాణికుల గుంపులో కూడా ఆ మమత తాకిడి పలువురి మనసును కదిలించింది. కేవలం ఈ ఘటన మాత్రమే కాదు%ా% గతంలో కూడా ముసలివాళ్లు, వికలాంగులు, గర్భిణీలు వంటి అవసరమున్న వారికి ఎల్లప్పుడూ ముందుగా సాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటూ వస్తున్నారు. కేవలం ఉద్యోగరీత్యా కండక్టర్ గా కాకుండా, ప్రతి ప్రయాణికుడిని ఆత్మీయంగా చూసుకునే ఆమె స్వభావం పలువురి మన్ననలను అందుకుంటోంది. మనసు మంచిదైతే మనిషి దేవత అవుతాడు అన్న నానుడికి ఎల్లమ్మ ప్రాణం పోసిన ఉదాహరణగా మారారు.



# ప్రజా సమస్యల పరిష్కారం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్- ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈరోజు బౌరంపేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల బాబు పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ ని పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీరమల్ ఫైనాన్స్ 'సమీక్ష' ఇప్పుడు జియోహాట్‌స్టార్, సన్ ఎన్ఎక్స్‌టీలో




**వరంగల్, 11 ఆగస్ట్ ( నవభూమి ):** పీరమల్ ఫైనాన్స్ రూపొందించిన 'సమీక్ష' సిరీస్, ఆర్థిక సవాళ్లను అధిగమించిన వ్యక్తుల నిజ జీవిత కథలను చూపిస్తూ, ఆర్థిక చేరికపై సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లైన జియోహాట్‌స్టార్, సన్ ఎన్ఎక్స్‌టీ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులను చేరుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందిన సమీక్ష, సరైన మార్గదర్శకత్వం మరియు పట్టుదలతో సాధారణ వ్యక్తులు ఎలా తమ జీవితాలను మార్చుకున్నారో చూపిస్తుంది. బ్రహ్మాజీ నిర్వహించిన ప్రత్యేక ఎపిసోడ్‌లో, శ్రీ కాసోజు చారి తన కలలింటి కోసం చేసిన కృషి, ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాన్ని భావోద్వేగపూర్వకంగా పంచుకున్నారు.పీరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి కథలు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తాయి" అన్నారు. సంస్థ మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్, ఈ కార్యక్రమం కేవలం కథలు కాకుండా, కస్టమర్ల ఆశయాలు, నమ్మకాన్ని అర్థం చేసుకోవడంలో ఒక వంతెన అని పేర్కొన్నారు.

# మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే వారికి అండ

- **మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**సూరారం కాలనీ సుందర్ నగర్ లో సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ డాక్టర్ దాక్షాయిని మహిళల కొరకు వారికీ ఉపాధి కల్పన చెయ్యాలనే ముఖ్యఉద్దేశం తో ఏర్పాటు చేసిన మహిళా ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి. ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతుమహిళలు విద్య ఆర్థిక స్వయం సమృద్ధి రాజకీయ సామాజిక న్యాయం వంటి రంగాల్లో మెరుగుపరుచుకోవాలని అదే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు..మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండేలా కృషి చేస్తున్న దక్షాయని గారిని చూసి అందరునేర్చుకోవాలనిఅభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ డాక్టర్ దాక్షాయిని, మరియు స్థానిక మహిళ నాయకురాలు, స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌పై దుష్ప్రచారం వైస్ ఛాన్సిలర్ స్పష్టీకరణ

- **నేడు జేఎన్టీయూహెచ్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో మీడియా సమావేశం**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11:** జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం జర్మన్ రోట్లింగెన్ యూనివర్సిటీతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంపై సోషల్ మీడియాలో, కొంత మంది చేత తప్పుడు సమాచారం ప్రచారం అవుతోందని యూనివర్సిటీ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుష్ప్రచారం కారణంగా విశ్వవిద్యాలయం ప్రతిష్ట దెబ్బతింటోందని, కొత్తగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అనవసర భయాందోళనలు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యతగా భావిస్తున్న వైస్ చాన్సలర్ నేడు (12.08.2025) ఉదయం 11.30 గంటలకు జేఎన్టీయూహెచ్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లోని వీఐపీ లౌంజ్లో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మీడియా ద్వారా నిజమైన సమాచారం ప్రజలకు చేరి, దుష్ప్రచారం ఆగిపోవడమే ఈ సమావేశం ఉద్దేశమని రిజిస్ట్రార్ తెలిపారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సి. ఉమా గౌరీ, స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, డిఐఓ కౌశిక్, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశిల్యా, ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్, నారాపల్లి ఫ్లైఓవర్ రోడ్డుకు మరమ్మతులు చేయాలి



**మేడ్చల్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి నారాపల్లి వరకు గల ఎలివేటెడ్ కారిడార్ ఫ్లే ఓవర్ నిర్మాణ పనులనుతిరిగి ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయం లో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మందమల్ల పరమేశ్వర్ రెడ్డి గార్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకూలంగా స్పందించి వెంటనే రోడ్డును మరమ్మత్తు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఫ్లైఓవర్ పనులను చేసే విధంగా కేంద్రమంత్రి తో మాట్లాడతానని చెప్పారు.

# ఎన్నికల కమిషన్ బాధ్యతలేమిటో గుర్తు చేస్తే దేశద్రోహులమా

- ఓటు చోరీపై రాహుల్ పోరాటానికి పూర్తి మద్దతు
- ఓటు చోరీ ఉద్యమానికి యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలి
- బీజేపీ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తూ భ్రష్టు పట్టిస్తోంది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11:** దేశంలోని పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఎన్నికల సంఘంతో కలసి ఓట్ల చోరీకి పాల్పడిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ ఉద్యమానికి యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిర్లక్ష్య ధోరణి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని, సాక్ష్యాధారాలతో రాహుల్ గాంధీ ముందుంచిన వాస్తవాలను సుమోటోగా తీసుకోవాల్సింది బదులు, లిఖిత పూర్వక ఫిర్యాదులు, ఆధారాలు సమర్పించమంటూ ఈసీ తప్పించుకుంటోందని విమర్శించారు. ఓటర్ల జాబితాను స్కాన్ చేసి ఆధారాలు ఇవ్వడం ప్రతిపక్షాల పని కాదు, ఎన్నికల కమిషన్ బాధ్యత అని సత్యం శ్రీరంగం వ్యాఖ్యానించారు. అంబేద్కర్ మాటలను ఉదహరిస్తూ, రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే వారు చెడ్డవారైతే అది చెడిపోతుంది అని గుర్తు చేశారు. గత 11 సంవత్సరాలుగా బీజేపీ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తూ భ్రష్టు పట్టిస్తోందని, ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనాయకులు కూడా ఎన్నికల కమిషన్ అరాచకాలు పై పోరాటానికి పిలుపునిచ్చారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటంలో అందరూ చేరాలని సత్యం శ్రీరంగం పిలుపుని చ్చారు.

## లబ్ధిదారులకు రూ. 2 లక్షల సీఎంఆర్ఎఫ్


# చెక్కుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప,ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి,కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే గారి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు.. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందనికొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహా గార్లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నిలుస్తారని తెలిపారు..

# రేపు న్యాక్‌లో 11గంటలకు హ్యామ్ రోడ్లపై కీలక సమావేశం

- మంత్రి కోమటి రెడ్డి అధ్యక్షతన సమావేశం.. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి, హాజరుకానున్న మంత్రి సీతక్క,సిఎస్ రామకృష్ణ రావు..





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 11 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రేపు(మంగళవారం) హ్యామ్ విధానంలో చేపట్టనున్న రోడ్లకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు నాక్ లో జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్,ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,ఆర్ అండ్ బి అధికారులు,బ్యాంకర్లు,కాంట్రాక్టర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్ల కు త్వరలోనే టెండర్ ప్రక్రియ మొదలు పెట్టేందుకు రేపటి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. ఆర్ అండ్ బి పరిధిలో ఇప్పటికే 17 ప్యాకేజీలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారనీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

నవభూమి


# రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా బోనాల పండుగ



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు11:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో రాజీవ్ గాంధీ నగర్ లో బోనాల పండుగా సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యక పూజలు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న నియోజకర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరారు.

# బిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని శ్రీ హెూమ్స్ కాలనీ 1, 2దీ సీసీ రోడ్స్ పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ నుంచి 20 లక్షల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా రు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, గోంగుల జిత్తు, 18 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రాజేందర్, అంజయ్య గౌడ్ , విజయ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్క స్వాధీనం మెంచజ్యోతీ సోనియాపై కేసు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్, రత్నదీప్ ఎదురుగా,రాజీవ్‌గాంధీనగర్, గృహ సంఖ్య 3-7-78లో నివసిస్తున్న ఒక వ్యక్తి తన నివాసం ముందు అక్రమంగా గంజా మొక్కను పెంచుతున్నాడని సమాచారం అందింది. ఆ సమాచారంపై వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకున్న తరువాత, పోలీసులు సమగ్రంగా పరిశీలించగా సుమారు ఆరు అడుగుల ఎత్తులో ఉన్న పచ్చని గంజా మొక్కను గుర్తించారు. ప్రాథమిక విచారణలో, ఆ వ్యక్తి పేరు మోంచజ్యోతి బోనియా, తండ్రి పేరు ధులారం బోనియా, వయసు 43 సంవత్సరాలు, ప్రెస్టన్ ఫెసిలిటీ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్‌లో భద్రతా గార్డ్‌గా పని చేస్తూ, గత ఒక సంవత్సరంగా బాచుపల్లి, రాజీవ్‌గాంధీనగర్ కాలనీలోనివసిస్తున్నట్లుతెలిసింది. విచారణలో,గతమూడుసంవత్సరాలుగా ఆ వ్యక్తికి గంజా సేవించే అలవాటు ఉందని, సుమారు ఆరు నెలల క్రితం వ్యక్తిగత వినియోగం కోసం ఉద్దేశపూర్వకంగా తన గృహం ముందు గంజా మొక్కను నాటినట్లు వెల్లడైంది.ఆ వ్యక్తిని చట్టబద్ధంగా అదుపులోకి తీసుకుని, గంజా మొక్కను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, గింజల ఉత్పత్తి మూలం ఇతర అక్రమ సాగు లేదా రవాణా కార్యకలాపాలకు సంబంధాలు ఉన్నాయా అన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనపరిష్కరించాలి





**మేడ్చల్ (నవభూమి బ్యూరో) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.:-** ప్రజావాణిలోస్వీకరించినధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు 71 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో

# రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం:యుఎస్ఎఫ్ఐ

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 11:(నవభూమి ప్రతినిధి)**కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్వి ద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ అన్నారు . ఈ సందర్భంగా ఈరోజు ఉదయం కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలకు కావస్తున్న కూడా ఇంతవరకు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం హీనమైన చర్య. ఒకపక్క స్కాలర్ షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది. ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఈ స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ మీదనే ఆధారపడి చదువు కొనసాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం విడుదల చేయకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నది. ఇంకోవైపు చదువు పూర్తి అయినా కూడా రియంబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీ యజమాన్యాలు ఈ పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తాము లేకపోతే సర్టిఫికెట్లు ఇవ్వబోమని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి నెలకొన్నది. మరి ఈనాడు పేద తరగతి విద్యార్థులకు చదువును దూరం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు. ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలని నీరుగారుస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నది. విచ్చలవిడిగా కార్పొరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న కూడా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నెరెత్తినట్టుగా వివరిస్తుంది. ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకొని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రేంబర్స్మెంట్ను విడుదల చేయాలని అదే విధంగా విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృషి,గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల విధానంపై ట్రస్మా హర్షం

- పది పరీక్షలు ఇకనుంచి కూడా పాత పద్ధతిలోనే
- 80:20 విధానంలో పరీక్షలు జరపాలని జీవో జారీ చేసిన ప్రభుత్వం
- ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం: రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్
- కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి హర్షం





**హైదరాబాద్,రోమింగ్ న్యూస్:** తెలంగాణలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 80% బాహ్య మూల్యాంకనం, 20% అంతర్గత మూల్యాంకనం కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ట్రస్మా స్వాగతించింది. ఈ మేరకు సంఘం సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. 2025%-%26 విద్యా సంవత్సరం నుండి ఈ విధానం అమలులోకి రానున్న నేపథ్యంలో, ప్రభుత్వ నిర్ణయం పట్ల ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సాధుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి,ట్రస్మా జాతీయ అడ్వైసర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డీ లు హర్షం వ్యక్తం చేశారు. తస్మా పలుదపాలుగా పదో తరగతి పరీక్షలను 80:20 పద్ధతిలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర విద్యాశాఖ ఉన్నతాధికారులను పలు దఫాలుగా కలిసి ట్రస్మా నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. ప్రభుత్వం తాము చేసిన ప్రతిపాదనల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల ట్రస్మా హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులలో మానసిక ఉల్లాసం... వారిలోని క్రియేటివిటీని వెలుగులోకి తీసుకురావడానికి ఈ విధానం ఎంతో దోహదపడుతుందని తాము ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు ట్రస్మా నాయకులు ఇప్పటికే పలు సార్లు ప్రకటించి న విషయం పాఠకులకు విధితమే.ప్రభుత్వం నిర్ణయం సరైనదే విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, వారి నిరంతర కృషి, ప్రాజెక్టు పనులు, అసైన్‌మెంట్ల వంటి అంతర్గత మూల్యాంకనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుందని ట్రస్మా పేర్కొంది. ఈ విధానం సమగ్ర మూల్యాంకన విధానం యొక్క లక్ష్యాలను నెరవేరుస్తుందని, విద్యార్థులకు సమానమైన మూల్యాంకనాన్ని అందిస్తుందని సంఘం అభిప్రాయపడింది. ఈ నిర్ణయాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు పాఠశాల విద్యాశాఖకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని సంఘం ప్రశంసించింది.

# ఓఆర్ఆర్‌పై ముగ్గురి మృతి



**కీసర,ఆగస్టు11,(నవభూమి న్యూస్):** ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర ప్రమాదం. సోమవారం ఔటర్ పై పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ ని ఢీ కొట్టిన టాటా ఇంట్రా వాహనం, ఔటర్ లో పని చేస్తున్న సిబ్బంది ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఒరిస్సా ప్రాంతానికి చెందిన నారాయణ 28, చెక్మోహన్ 24, జైరామ్ 32 సం.రాలుగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం గాజువాక నుండి సెల్ ఫోన్ టవర్ సామగ్రి తో మేడ్చల్ వస్తున్న టాటా ఇంట్రా వాహనం డ్రైవర్ గణేష్ మద్యం మత్తులో వాహనం నడపడంతో ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు కీసర పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. పోలీసుల అదుపులో నిందితుడు డ్రైవర్ గణేష్.

# కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ దృష్టికి కాలనీల సమస్యలు

**వినతి పత్రం అందజేసిన సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి**

**ప్రధాన రహదారి, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధి కోరిన స్థానికులు**



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 11:** కూకట్ పల్లి భరత్‌నగర్ కాలనీతో పాటు పరిసర అనుబంధ కాలనీలు, బస్తీల సమస్యలను పరిష్కరించాల్సిందిగా జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డితో పాటు స్థానికులు కలిసారు. ఈ సందర్భంగా వారు కాలనీల్లో ఉన్న ప్రధాన సమస్యలను వివరించారు. కాలనీలోకి వచ్చే ప్రధాన దారి, వీధిదీపాల లేమి, అంతర్గత రహదారులు, పార్కుల సుందరీకరణ వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వాకింగ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, బిక్షపతి గౌడ్, బాబు, లక్ష్మణ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గిరినగర్‌లో రోడ్డులు- డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 11:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డి విజన్ పరిధిలోని గిరినగర్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ కొత్త లైన్ వేసినప్పుడు వివిధ గల్లీ రోడ్లు పూర్తిగా నడవడానికి వీలు లేకుండా అయ్యాయి అని రోడ్ పనులు టెండర్లు అయిపోయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టి వెంటనే రోడ్డు పనులు జరిపించాలి అని గిరి నగర్ నందు వరద నీటి కాలువను 2023 ఆగస్టులో 90 లక్షలతో చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఈరోజు జరిగిన ప్రజావాణిలో గిరినగర్ సిపిఐ నాయకులు శ్రీనివాస్, యాదగిరి కుతుబుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు .



# ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం

- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**కొత్తగూడెం ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదు అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. 30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ కాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు. సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్ ఎమ్మెల్యేల ప్రశంస రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని. విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు,గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.









# ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**మేడ్చల్ (నవభూమి బ్యూరో)** ప్రజావాణిలోస్వీకరించినధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు 71 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.